సంపుటి: 1 | సంచిక: 141 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in మంగళవారం, 20 డిసెంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# అప్పుల భారంలో ఆంధ్రప్రదేశ్

- ఏటా గణనీయంగా పెరుగుతున్న అప్పుల శాతం
- బ్జడెట్‌లో చూపించిన వాటి కంటే భారీగా పెరుగుతున్న అప్పులు
- లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయక మంత్రి పంకజ్ చౌదరి

**న్యూఢిల్లీ డిసెంబర్ 19 (యదార్థవాది)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నట్టుగా పార్లమెంటు సాక్షిగా కేంద్రం వెల్లడించింది. ఏటేటా విపరీతంగా ఏపీ అప్పుల భారం పెరుగుతోందని స్పష్టం చేసింది. బడ్జెట్ లెక్కల ప్రకారం 2018లో ఆంధ్రప్రదేశ్ అప్పు 2,29,333.8 కోట్లు ఉండగా.. ప్రస్తుతం 3,98,903.6 కోట్లకు చేరినట్లుగా లిఖితపూర్వకంగా కేంద్రం తెలిపింది. కేవలం అప్పుల భారం మాత్రమే కాకుండా ఏటా అప్పుల శాతం గణనీయంగా మిగతా 2లో..

# మంత్రి మల్లన్నకు సొంత పార్టీ ఎమ్మెల్యేల షాక్





**తన వర్గానికే పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం**

- ఇది రహస్య భేటీ కాదు.. కర్టసీ మీటింగ్ అన్న వివేకానంద
- సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మాధవరం, వివేకానంద, బేతి, అరికెపూడి
- మైనంపల్లి నివాసంలో భేటీ.. ప్రగతి భవన్ నుంచి ఎమ్మెల్యేలకు ఫోన్

**హైదరాబాద్ డిసెంబర్ 19 (యదార్థవాది)** మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా సొంత పార్టీ ఎమ్మెల్యేలు కీలక సమావేశం నిర్వహించడం బీఆర్ఎస్ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఈ క్రమంలో అసమ్మతి ఎమ్మెల్యేకు ప్రగతి భవన్ నుంచి పిలుపు వచ్చింది. వారు సాయంత్రం లోగా కలవాని అంటూ సమాచారం ఇచ్చారు. మంత్రి మల్లారెడ్డి ప్రస్తుతం మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉండగా మల్కాజ్ గిరి, ఉప్పల్ పరిధిలోని నియోజకవర్గాల్లో ఆయన జోక్యం చేసుకోవడంపై ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తోన్నారు. సోమవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఇంట్లో మేడ్చల్ జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పాల్గొన్నారు.మార్కెట్ కమిటీ ఛైర్మన్ మార్పు విసయంలో మల్లారెడ్డి తీరుపై వివేకానంద గౌడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పదవుల విషయంలో మంత్రి తమకు సమాచారం ఇవ్వడం లేదని కృష్ణారావు, అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది రహస్య భేటీ కాదని, కర్టసీ మిటింగ్ అని వివేకానంద పేర్కొన్నారు. కుటుంబం లాంటి పార్టీలో చాలా అంశాలు ఉంటాయని, మార్కెట్ కమిటీ పదవి అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తొందర పడి జీవో ఇచ్చారని, ఎమ్మెల్యేలమంతా ఒక మాటపైన ఉన్నామని తెలిపారు. పార్టీ అధిష్టానం దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని వివేకానంద స్పష్టం చేశారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తమ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని, పదవులన్నీ ఒకే నియోజకవర్గానికి వెళుతున్నాయని ఆరోపించారు. జిల్లా పదవులన్నీ మంత్రి తీసుకెళ్లి పోతున్నారని, మంత్రి తమను పట్టించుకోవడం లేదన్నారు. మల్లారెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కృష్ణారావు విమర్శించారు. ఇక నామినేటెడ్ పదవులు తమ కార్యకర్తలకు రావడం లేదని, తమ అనుచరులకే ఇప్పించుకుంటున్నారని అరికెపూడి గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. మల్లారెడ్డికి వ్యతిరేకంగా సొంత పార్టీ ఎమ్మెల్యేలు భేటీ కావడం బీఆర్ఎస్ మిగతా 2లో..

# తెలంగాణలో ఇంటర్ షెడ్యూల్ విడుదల



- ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ప్రాక్టికల్స్
- మార్చి 15వ తేద నుండి పరీక్షలు
- ఉ. 9గం. నుంచి 12గం. వరకు తిరిగి మ. 2గం. నుంచి సాయంత్రం 5గం.కు

**హైదరాబాద్,డిసెంబర్19 (యదార్థవాది)** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చి 15వ తేద నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 16 నుంచి మొదలవుతాయి.ఉదయం 9 నుంచి 12 వరకు పరీక్షలు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు మాత్రం ఫిబ్రవరి 15వ తేదీ నుంచి మొదలు కానున్నాయి. రెండు విడుతలుగా అంటే ఉదయం 9 నుంచి 12 వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు జరుగుతాయి. ఏప్రిల్ 3వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల టైంటేబుల్ ను ఇంటర్ బోర్డు రిలీజ్ చేసింది.



## కాంగ్రెస్‌ను ముందుకు తీసుకెళ్తే... సీనియర్లు సహించరు

**ఇతరులెవరూ తలలు బద్దలు కొట్టుకోవాల్సిన అవసరం లేదు**
**సొంతపార్టీవారే దెబ్బతీసుకుంటారు: విజయశాంతి**

హైదరాబాద్,డిసెంబర్19 (యదార్థవాది) తెలంగాణ కాంగ్రెస్‌లో పంచాయితీ ముదిరి పాకాన పడిరది. కాంగ్రెస్ కమిటీ పదవులపై ఆ పార్టీ నేతలు అసంతృప్తితో ఉన్నారు. కొందరు నేతలు పదవులకు రాజీనామాలు చేశారు. తెలంగాణ మిగతా 2లో..



# నార్కొటిక్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- మాదకద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు
- అధికారులను ఆదేశించిన సిఎం జగన్

**అమరావతి డిసెంబర్ 19 (యదార్థవాది)** ఎపిని నార్కొటిక్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా మాదకద్రవ్యాల వినియోగం ఉండకూడదన్నారు.ఎస్ఈబీ, అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి జగన్ సమీక్ష నిర్వహించారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం పోలీసు, అబ్కారీ శాఖ కలిసి పని చేయాలని అధికారులకు సూచించారు. నార్కొటిక్స్‌కు వ్యతిరేకంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో భారీ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. ఎస్ఈబీ టోల్ ఫ్రీ నెంబర్‌ను మిగతా 2లో..

## హైదరాబాద్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ కార్యాలయంలో హత్య




**హైదరాబాద్,డిసెంబర్19 (యదార్థవాది)** నగరంలో యువకుడి హత్య కలకలం సృష్టించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని లలిత్‌బాగ్ కార్పొరేటర్ కార్యాలయంలో యువకుడిపై గుర్తు తెలియని దుండగులు కత్తులతో దాడి చేశారు. తీవ్ర కత్తిపోట్లకు గురైన యువకుడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స మృతి చెందాడు. వివరాల్లోకి .. మిగతా 2లో..

## పార్టీ పేరును మార్చిన... తెలంగాణ ద్రోహి కేసీఆర్



- బంగారు కూలి పేరుతో టీఆర్ఎస్ నిధులు సమకూర్చడంపై జరుగుతున్న దర్యాప్తు
- టిఆర్ఎస్ పేరును బిఆర్ఎస్‌గా మార్పు
- ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసిన రేంవత్ రెడ్డి

న్యూఢిల్లీ,డిసెంబర్19(యదార్థవాది) టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడంపై ఢిల్లీ హైకోర్టులో టిపిసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్‌కు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టును సంప్రదించారు. బంగారు కూలి పేరుతో టీఆర్ఎస్ నిధులు సమకూర్చు కోవడానికి సంబంధించి మిగతా 2లో..

## మాచర్ల ఘటనలో పోలీసుల ప్రేక్షక పాత్ర

**జాతీయ మానవహక్కుల సంఘానికి వర్ల లేఖ**



అమరావతి,డిసెంబర్ 19(యదార్థవాది) పోలీసుల నిర్లక్ష్యంతో ఏపీలో శాంతిభద్రతలు కరవయ్యాయని టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ప్రజలు మాచర్లను వదిలి బయటకు పోయే పరిస్థితులు మిగతా 2లో..



## చంటిబిడ్డతో... అసెంబ్లీకి ఎమ్మెల్యే

**అభినందించిన తోటి ఎమ్మెల్యేలు**

నాగ్‌పూర్,డిసెంబర్19(యదార్థవాది) : ఓ మహిళా ఎమ్మెల్యే నెలల వయసున్న తన పసిబిడ్డను తీసుకుని అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. బాలింత అయి వుండి బాధ్యతను మరిచిపోకుండా అసెంబ్లీకి వచ్చిన ఆ మహిళా ఎమ్మెల్యేపై సాటి ఎమ్మెల్యేలు అభినందనల వర్షం కురిపించారు. మహారాష్ట్ర అసెంబ్లీలో ఈ ఘటన చోటుచేసుకుంది. నాగ్‌పూర్‌కు చెందిన మహిళా ఎమ్మెల్యే సరోజ్ బాబూలాల్ అహిరే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) నాయకురాలు. గత సెప్టెంబర్ 30న ఆమె ఒక ఆడబిడ్డకు మిగతా 2లో..



2లో..

## విశాఖలో డ్రోన్ టెక్నాలజీ.. ఏర్పాటు చేయండి

**రాజ్యసభలో కోరిన ఎంపి విజయసాయి**

